
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి
బుధవారం 21 ఫిబ్రవరి 2024



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

## చత్రపతి శివాజీ నేటి తరానికి ఆదర్శం : కొప్పుల రవి

గుమ్మడిదల లో ఘనంగా శివాజీ మహారాజ్ శోభాయాత్ర



వివరాలు 5లో



గాంధీనగర్‌లో బోర్లు వేయించాలని

## కలెక్టర్‌కి వినతి

వివరాలు 4లో

## సమ్మక్క - సారలమ్మ జాతరకు ముస్తాబైన అక్కెనపల్లి

- నేటి నుంచి మూడు రోజుల పాటు ఉత్సవాలు
- సుమారు 40 సంవత్సరాలుగా కొనసాగుతున్న జాతర
- రెండేళ్లకోసారి జరిగే జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి



వివరాలు 3లో

# గ్రామాల్లో మంత్రి సుడిగాలి పర్యటన





- రైతులు పార్టీలకు అతీతంగా సంఘంగా ఏర్పడి ఎత్తిపోతల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి.
- సింగీతంలో రెండున్నర కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన.
- రెండు కోట్ల పదహారు లక్షలతో బొగులంపల్లి ఎత్తిపోతల పథకం అదనపు గ్రావిటీ కెనాల్ పనులు ప్రారంభం.
- 30 లక్షలతో కర్చల్ - బొగులంపల్లి ప్రాజెక్టు మెటల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన.
- కర్చల్, యూసుఫ్ పూర్, ధర్మాపూర్, అల్లపూర్ గ్రామాల్లో మంత్రి సుడిగాలి పర్యటన.

దామోదర్ రాజనర్సింహ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం చేపట్టిన ఎత్తిపోతల పథకాలను రైతులు పార్టీలకతీతంగా కమిటీని ఏర్పాటు చేసుకొని మరింత అభివృద్ధి చెందాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ , సైన్సు-టెక్నాలజీ శాఖా మాత్యులు దామోదర్ రాజనర్సింహ అన్నారు.ప్రభుత్వం ఒక రైతుల సాగునీటి అవసరాల కోసం ఎత్తిపోతల పథకం ను ఏర్పాటు చేసి ఇస్తుందని ఆ ఎత్తిపోతల పథకం అలనా పాలనా చూడాల్సిన బాధ్యత రైతులది అని అన్నారు. ఎత్తిపోతల పథకం అలనా పాలన చూడకుంటే ఎన్ని కోట్లు వెచ్చించిన ఎత్తిపోతల పథకమైన నిరుపయోగంగా మారుతుందన్నారు.గత 12 సంవత్సరాల క్రితం 18 కోట్ల రూపాయలతో నిర్మించిన బోగులంపాల్లి ఎత్తిపోతల పథకం ను పట్టించుకునేవారు లేక శిథిలావస్థకు చేరిందని మోటార్లు దొంగలు ఎత్తుకెళ్లారని రైతుల శ్రేయస్సు కోసం తిరిగి ఎత్తిపోతల పథకం నడవడానికి వీలుగా రాయికోడ్ మండలంలోని ఆరు గ్రామాలకు చెందిన 1250 మంది రైతుల 2600 ఎకరాల పంట పొలాలకు సాగునీరు అందించడానికి రెండు కోట్ల 16 లక్షలతో ఎత్తిపోతల పథకం మరమ్మత్తు పనులు అదనపు గ్రావిటీ పైప్ లైన్ లో ఏర్పాటుకు పనులు చేపట్టినట్లు తెలిపారు.

వివరాలు 8లో

## ఆంధ్రబ్యాంకులో... ఘరానా మోసం..!

- లోన్ రూపంలో రూ.27 కోట్ల కుచ్చుటోపి
- 12 మంది రిమాండ్
- వివరాలు వెల్లడించిన రామచంద్రాపురం సీఐ నరేందర్ రెడ్డి

రామచంద్రాపురం: మేజర్ న్యూస్ : తప్పుడు ధృవీకరణ పత్రాలు సమర్పించి అప్పటి ఆంధ్రాబ్యాంక్ ప్రస్తుత యూనియన్ బ్యాంకుకు లోన్ రూపంలో సుమారు 27 కోట్ల రూపాయల కుచ్చు టోపీ పెట్టిన 12 మందిని రామచంద్రాపురం పోలీసులు అరెస్ట్ చేశారు. రామచంద్రాపురం సీఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... రామచంద్రాపురం పట్టణంలోని ఆంధ్ర బ్యాంకులో 2016లో అప్పటి ఆంధ్ర బ్యాంక్ లో పని చేస్తున్న మేనేజర్, లీగల్ టీమ్, బ్యాంక్ ఏజెన్సీ, చాటెడ్ అకౌంట్ సభ్యులందరూ కలిసి 15 కంపెనీలకు చెందిన వ్యక్తులకు బిజినెస్ లోన్ కింద తక్కువ విలువ గల స్థిర, చరాస్తులను ఎక్కువ వాల్యువేషన్ గా చూపి లోన్ రూపంలో రూ. 27 కోట్లు తీసుకున్నారు. తీసుకున్న లోన్లను రెండు సంవత్సరాల వరకు సజావుగానే చెల్లించారు. సదరు బ్యాంకు ఇంటర్నల్ అధికారులు ఆడిట్ చేయగా అసలు విషయం బయట పడింది. దీనిపై 2021లో రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదవగా విచారణ చేపట్టారు. లోన్ కు సంబంధించి అవకతవకలకు పాల్పడిన 12 మందిని మంగళవారం అరెస్ట్ చేసి సంగారెడ్డి కోర్టుకు పంపించినట్లు సీఐ పేర్కొన్నారు.

# జిహెచ్ఎంసి వార్షిక బడ్జెట్ 7,937 కోట్లు ఏకగ్రీవ ఆమోదం

- నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి వెల్లడి
- రెవిన్యూ ఆదాయం 5938 కోట్లు ,అందులో రెవిన్యూ వ్యయం 3458 కోట్లు.
- రెవిన్యూ మిగులు బడ్జెట్ 3840 కోట్లు, క్యాపిటల్ రిశిప్ట్
- రూ.4479 కోట్లు ,కేపిటల్ వ్యయం రూ.4,479/- కోట్లు,
- శానిటేషన్, అడ్వర్టైజ్‌మెంట్స్‌పై హౌస్ కమిటీ ఏర్పాటు






హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రూపొందించిన అంచనా బడ్జెట్ రూ.7,937/- కోట్లకు కౌన్సిల్ లో మంగళవారం ఆమోదించింది. సోమవారం వాయిదా పడ్డ హైదరాబాద్ మహా నగర పాలక సంస్థ సాధారణ సమావేశం తిరిగి మంగళవారం ఉదయం మేయర్ విజయలక్ష్మి అధ్యక్షతన జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశం ప్రారంభమైంది.ఈ సమావేశంలో మొత్తం రూ.7,937/- కోట్ల అంచనా బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు. సమావేశంలో అందరూ బడ్జెట్ ను ఏకగ్రీవంగా ఆమోదించి నట్లు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రకటించారు.మొత్తం బడ్జెట్ రూ.7,937/- కోట్లు కాగా అందులో రెవెన్యూ ఆదాయం రూ.5,938/- కోట్లు, రెవెన్యూ వ్యయం 3458 కోట్ల రెవెన్యూ మిగులు రూం2840 కోట్లు, క్యాపిటల్ రిశిప్ట రూ.4479 కేపిటల్ వ్యయం రూ.4,479/- కోట్లు, మొత్తం ఖర్చు రూ.7,937/- కోట్లుగా పేర్కొన్నారు.అంతకు ముందు ఉదయం సభ ప్రారంభం లో మిగిలిన శానిటేషన్ టౌన్ ప్లానింగ్, స్పోర్ట్స్, ప్రాపర్టీ టాక్స్ అంశాల పై ప్రశ్నోత్తరాల కార్యక్రమం కొనసాగించారు. ఈ సందర్భంగా పలువురు కార్పొరేటర్లు తమ తమ డివిజన్ లలో క్రీడా ప్రాంగణాల నిర్వహణ సక్రమంగా లేదని, సత్వరం వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలని కోరారు. సంబంధిత అధికారుల అలసత్వం పై పలువురు కార్పొరేటర్లు అసంతృప్తిని వ్యక్తం చేశారు. జోనల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు కార్పోరేటర్లు సమస్యల విషయ మై ఫోన్ చేసినప్పుడు స్పందించాలని, ఇట్టి విషయమై సమీక్షించాలని మేయర్ కమిషనర్ కు సూచించారు.జిహెచ్ఎంసికి మేజర్ ఆదాయ వనరు పన్ను వసూళ్ల ని, బల్దియాలో ఆస్తి పన్ను సక్రమంగా వసూలు చేయాలని, బకాయిలపై దృ్యష్టి సారించాలని కార్పొరేటర్లు కోరారు. ఆన్లైన్ సెల్ఫ్ అసెస్మెంట్ ఆఫ్ ప్రాపర్టీ టాక్స్ విధానం పై వివరణ కోరగా సంబంధిత అధికారులు వివరించారు. ఆస్తి పన్ను చెల్లింపులకు వన్ టైం సెటిల్మెంట్ పథకం మళ్లీ అమలు చేయాలని, అందుకు కమిషనర్ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని కార్పొరేటర్లు మేయర్ ను కోరారు. రెసిడెన్షియల్ పర్మిషన్ తీసుకుని రాత్రికి రాత కమర్షియల్ గా మారుస్తున్నారని, వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా కమిషనర్ రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ... జిహెచ్ఎంసి కి వచ్చే ఆదాయంలో పెద్ద మొత్తం ఆదాయ పన్ను వసూళ్ల ద్వారా నే సమకూరుతుందని అన్నారు. రోజు రోజు కు సిటీ పెరుగుతుందని, జిహెచ్ఎంసి రెవెన్యూ పెంచుకునేలా తగిన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నాన్ రెసిడెన్షియల్ కు ఏ విధంగా ట్యాక్స్ ఫిక్స్ చేయాలన్నది చట్టం లో ఉందన్నారు. నాన్ రెసిడెన్షియల్ చాలా కేటగిరీలున్నాయి జి ఏ ఎస్ మ్యాపింగ్ ద్వారా డోర్ నెంబర్ రేషనలైజేషన్ చేయడం జరుగుతుంది. తద్వారా ఆదాయం పెంచడం కోసం కృ్యషి చేస్తామన్నారు. టాక్స్ వసూళ్ల లోకాన్ని సమస్యలున్నాయి సమీక్షలో పరిష్కార మార్గాలను వెతుకుతున్నామన్నారు. రెసిడెంట్స్, నాన్ రెసిడెంట్ పై టాక్స్ వేర్వేరు రేట్లు ఉన్నాయి. రేట్ల మార్పు పై 2017, 2019 లో జిఓ లు విడుదలయ్యాయి. ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన డిగ్నిటీ హౌసెస్ కు డోర్ నెంబర్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. నగరంలో విరుద్ధంగా ఓయో హోటల్స్ హాస్టల్ ల పై విచారణ చేసి టాక్స్ పై చర్యలు తీసుకుంటామన్నారు. టాక్స్ వసూళ్లలో చట్టప్రకారం వెళుతున్నాం. నిబంధనలు అతిక్రమిస్తే పెనాల్టీ వేస్తామన్నారు. పార్కింగ్ కోసం ఉన్న సెల్లార్లలో ఇతర అవసరాల కోసం వాడితే కఠిన చర్యలు తీసుకుంటాం. సిటిలో సెల్లర్ లను పార్కింగ్ పై పోలీస్, జిహెచ్ఎంసి జాయింట్ సర్వే చేస్తామన్నారు.శానిటేషన్ కు సంబంధించి జిహెచ్ఎంసి లోని అన్ని డివిజన్లలో సమస్యలు ఉన్నాయని ఆయా కార్పొరేటర్లు మేయర్ దృ్యష్టికి తీసుకువచ్చారు. శానిటేషన్ విషయమై సంబంధిత అడిషనల్ కమిషనర్ సమాధానం ఇచ్చారు స్వీపింగ్ మిషన్ లనిర్వహణ వివరించారు నాన్ సి ఆర్ ఎం



పి 18 స్వపింగ్ మిషన్లు కాగా సి.ఆర్.ఎం కి 20 తో పాటు 38 స్విపింగ్ మిషన్ లు ఉన్నాయని ఆయన వివరించారు . స్వీపింగ్ మొత్తం 18 ఉన్నాయన్నారు. అవసరమైన స్వీపింగ్ మిషన్ పెంచాలని, అలాగే సిబ్బందిని పెంచాలని, అదేవిధంగా గ్రీన్ వేస్ట్ ను తొలగించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. స్వచ్ఛ ఆటోలు ద్వారా ఇంటింటికి చెత్త సేకరణ చేయాలనిజి వి పి ల నుండి తరుచుగా, రోజు చెత్త తీసుకువెళ్లేలా చూడాలని అన్నారు. మెకానికల్ స్వీపింగ్ మిషన్లు లేని చోట ఇవ్వాలని పలువురు సభ్యులు కోరారు. లేదా లాంగ్ స్టాండింగ్ అబ్సెంట్ గా ఉన్న వారిని తొలగించి కొత్త వారిని నియమిచుకోవడానికి గతంలోనే స్టాండింగ్ కమిటీ నిర్ణయించింది. పారిశుద్ధ్య కార్మికుల నియామకం లేక నగర వ్యాప్తంగా చెత్త పేరుకుపోతుందని పలువురు కార్పొరేటర్లు కోరారు. ఈ విషయం పై మేయర్ శానిటేషన్ నిర్వహణపై హౌస్ కమిటీ వేస్తున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా మేయర్ శానిటేషన్, అడ్వర్టైజ్మెంట్స్ పై ఆల్ పార్టీ ప్రతినిధులతో కూడిన హౌస్ కమిటీని వేస్తున్నట్లు ప్రకటించారు.ఈ సమావేశంలో జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్, ఎమ్మెల్సీ లు ఎం ఎస్ ప్రభాకర్, శాసనసభ్యులు మిర్ జుల్ఫేకర్ అలీ, మాజిద్ హుస్సేన్, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

## కన్నకూతురు పైన అత్యాచారం చేసిన మానవ మృగానికి నాంపల్లి కోర్టు 25 సంవత్సరాల కఠినమైన కారాగార శిక్ష

**- ఏ సి.పి నరేష్ రెడ్డి , ఇన్స్‌పెక్టర్ రవికుమార్‌ల దర్యాప్తు లో దొరికిన ఆధారాలతో శిక్ష ఖరారు -**

**2022 లో కేసునమోదు 2024 లో శిక్ష ఖరారు.**



సోమాజిగూడ/మేజర్ న్యూస్: సభ్య సమాజం తల దించుకునే లా కన్నకూతురు పైన అత్యాచారం చేసి మానవ మృ్యగం లా వ్యవహరించిన తండ్రి రామావత్ రమేష్ అనే వ్యక్తి కి 25 సంవత్సరాల కటిన కారాగార శిక్ష ను విధిస్తూ సంచలన తీర్పు నిచ్చింది. ఫిబ్రవరి .. 20.... బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 2022 సంవత్సరం లో కన్నకూతురు పైన అత్యాచారం చేసిన కసాయి తండ్రి కి 25 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష తోపాటు 5 వేల రూపాయల జరిమాణను విధిస్తు నాంపల్లి 12 వ అదనపు సెషన్స్ కోర్టు తీర్పు వెలువరించింది . చట్టాలు ఎన్ని వచ్చినా ఈ మృ్యగాల్లో మాత్రం మార్పు రావడం లేదు. చిన్న పిల్లల నుంచి ముసలి వారి వరకు ఎవ్వరినీ వదలడం లేదు. ఇది ఇలా ఉంటే ఒక కామాంధుడు కసాయి తండ్రి వావి వరుసలు మరిచి మైనర్ అయిన కన్న బిడ్డ మీద అత్యాచారానికి పాలుపడిన సంఘటన బోయినపల్లి లోని హనుమన్ దేవాలయం సమీపంలోని గుడిసె లలో 2022 మార్చ్ 17 న చోటుచేసుకున్నది. కూతురి అలన పాలన చూడాల్సిన తండ్రి కూతురిపై కన్నేసి అత్యాచారానికి పాల్పడుతున్నాడు. రెండవ భార్యా ఇచ్చిన సమాచారం తో విషయం వెలుగులోకి రావడంతో కసాయి తండ్రిపై కేసు నమోదైంది. విచారణ జరిపిన న్యాయస్థానం ఆ కామాంధుడికి 25 సంవత్సరాల జై శిక్షతో పాటు రూ. 5 వేలు జరిమానా విధించింది. ఈ కేసును దర్యాపతు చేస్తున్న ఆనాటి బోయినపల్లి ఇన్స్పెక్టర్ కోనేరు రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్కర్నూల్ జిల్లా నర్సయ్య పల్లి తాండా కు చెందిన రామావత్ రమేష్( 30 ) కు సరోజా తో 10 సంవత్సరాల క్రితం వీరికి ఒక ఓకూతురు ఓ కుమారుడు వున్నారు నిందితుడు రమేష్ చెత్త బండి తరలించే ఆటో డ్రైవర్ గ పని చేస్తూ బోయినపల్లి హనుమాన్ దేవాలయం వద వుండే గుడిసెలో నివాసం ఉంటున్నాడు . అయితే రామావత్ రమేష్ కు సరోజా గొడవల కారణంగా విడాకులు కావడం తో రామావత్ రమేష్ రామావతి రజిత ను రెండవ వివాహం చేసుకున్నడు వీరి కి ఓ కూతురు , ఈ క్రమమం లో అందరూ కలిసి ఒకే చోట వుంటున్నారు . దీంతో కన్నా కూతురు పైన కనేసిన తండ్రి రామావత్ రమేష్ రెండవ భార్య రజిత పడుకున్న తరువాత మొదటి భార్య కు వుట్టిన తన కన్నా కూతురు పైన అత్యాచారం చేస్తుండేవాడు . ఈ క్రమమం లో ఒక్కరోజు భార్య పడుకున్న తరువాత కన్నకూతురు వద్దకు వెళ్లి ఆమెను అత్యాచారం చేస్తుండగా కూతురు విడిపించుకుని క్రమమం లో నిద్ర లేచిన భార్య రజిత ఈ విష్యమును కనుల చూసింది దీంతో తల్లి మనసుతో చాలించి పోయిన భార్య రజిత బోయినపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది దీంతో 2022 లో కేసు నమోదు చేసుకున్న ఇన్స్పెక్టర్ రవికుమార్ ఏ సి పి నరేష్ రెడ్డి లు దర్యాప్తు చేస్తున్నారు ఈ క్రమమం లో పోలీసులు అందించిన పక్కా ఆధారాల తో విచారణ జరిపిన నాంపల్లి 12 వ మెట్రోపాలిటన్ సెషన్స్ న్యాయస్థానం న్యాయ మూర్తి టి. అనిత కామాంధుడికి 25 సంవత్సరాలు శిక్షతో పాటు రూ. 5 వేలు జరిమానా విధించిందని . అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ .ఏ రామ్ రెడ్డి వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు .

## శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి సామూహిక కుంకుమార్చన





డెప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్; ఈరోజు శ్రీ ఉజ్జయిని మహాకాళి దేవస్థానం నందు అమ్మవారి సామూహిక కుంకుమార్చనలో బాగంగా ఉ.9.30 ని.లకు కళశస్థాపన పూజ కార్యక్రమం ఆలయ ఈ.ఓ. గుత్తా మనోహ రెడ్డి మరియు చైర్మన్ రామేశ్వర్, ధర్మకర్తల మండలి సభ్యులు మరియు భక్తులు పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ.ఓ. గుత్తా మనోహ రెడ్డి దంపతులు మహిళా భక్తురాలికి సువాసిని పూజ చేయడం జరిగినది. ఈ పూజలో సుమారు 500 మంది మహిళా భక్తులు పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన సమర్పించడం జరిగినది. పూజ అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేయడం జరిగినది.

సూర్య

బుధవారం 21 ఫిబ్రవరి 2024

# సమ్మక్క - సారలమ్మ జాతరకు ముస్తాబైన అక్కెనపల్లి

- నేటి నుంచి మూడు రోజుల పాటు ఉత్సవాలు
- సుమారు 40 సంవత్సరాలుగా కొనసాగుతున్న జాతర
- రెండేళ్లకోసారి జరిగే జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి





మేజర్ న్యూస్,నంగునూర్:- ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చే సమ్మక్క, సారలమ్మ జాతరకు నంగునూరు మండలంలోని అక్కెనపల్లి గ్రామం ముస్తాబైంది. రెండు యేండ్లకు ఒకసారి మేడారంలో జరిగే జాతర మాదిరిగానే అదే ముహూర్తానికి ఇక్కడి గ్రామంలోను సమ్మక్క, సారలమ్మ జాతరను నిర్వ హించడం ఆనవాయితీగా వస్తుంది. సుమారుగా 40 సంవత్సరాలుగా గ్రామంలో జాతర నిర్వహిస్తున్నారు. మేడారం వరకు వెళ్ళలేని భక్తులకు సౌకార్యర్థం ఇక్కడ మొక్కులు తీర్చుకునేలా సమ్మక్క, సారక్క గద్దెలను తీర్చిదిద్దారు. భక్తులు కోరుకున్న కోరికలు నెరవేరడంతో ఇక్కడి అమ్మవార్లను దర్శించుకునేందుకు మండలంలోని భక్తులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒక సారి వచ్చే ఈ జాతరలో భక్తులు మొక్కులను తీర్చుకునేందుకు వారి నిలువెత్తు బంగారం (బెల్లం ) సమర్పించి ఓడి బియ్యం పోసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. నేటి నుంచి 23వ తేదీ వరకు జరిగే ఈ ఉత్సవాలను వీక్షించేందుకు ఏర్పాట్లను పూర్తి చేయడంతో అక్కెనపల్లి గ్రామంలో పండుగ వాతవరణం నెలకొంది. ఈ ఉత్సవాల్లో భాగంగా బుధవారం రోజున సారలమ్మను గద్దెకు తీసుకురావడం, గురువారం సమ్మక్కను గద్దెకు తీసుకువచ్చే కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించనున్నారు. ఈ జాతరలో భాగంగా శుక్రవారం రోజున భక్తులు ముడుపులు చెల్లించి, మొక్కులను తీర్చుకోనున్నారు. శనివారం రోజున అమ్మవార్లు వన ప్రవేశం చేయనున్నారు.జాతర ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి సమస్యలు తలె త్తకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఉత్సవాల్లో భాగంగా రాత్రి వేళల్లో ఒగ్గు కథ, సాంస్కృతిక కార్యక్ర మాలను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

## మేడారం వెళ్లలేని భక్తుల సౌకార్యర్థం

రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే మేడారం జాతరకు వెళ్లలేని భక్తులకు అక్కెనపల్లి సమ్మక్క, సారక్క జాతర ఎంతగానో సౌకర్యార్థంగా ఉంటుంది. మేడారంలో జరిగే సమయానికే ఇక్కడ జాతరను నిర్వహించడంతో చాలా మంది భక్తులు ఇక్కడే మొక్కులు చెల్లించుకుంటారు. భక్తులు వారి నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించి, అమ్మవార్లకు ఓడి బియ్యం పోసి పూజలు నిర్వహిస్తారు. సమ్మక్క, సారలమ్మలను గద్దెల వద్దకు వచ్చే సమయంలో గ్రామస్థులు డప్పు, చెప్పులతో, శివసత్తుల పూనకలతో గద్దెల వరకు వచ్చి మేకలను బలిచ్చి బంధువులతో కలిసి వేడుకగా జరుపుకుంటారు. అనంతరం బంధుమిత్రులతో కలిసి సహాఫక్తి భోజనలు చేసి ఇంటికి తిరుగు ప్రయాణం అవుతారు.

## జాతరకు బీజం పడింది ఇలా

నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామ శివారులో గల పులిగుండ్ల సమీపంలో 40 సంవత్సరాల కిందట ఓ గొర్రెల కాపరి మేకలను మేపుతుండుగా పెద్ద గుండు ప్రాంతంలో పసుపు, కుంకుమ ముద్దలు కనిపించాయి. ఈ విషయం కాస్త గ్రామస్థులకు తెలియగానే అక్కడికి గ్రామస్థులందరూ తండోప తండాలుగా తరలి వచ్చి పరిసరాలను పరిశీలించారు. మేడారంలో సమ్మక్క, సారక్క జాతర కొన్ని రోజుల ముందే ఈ ప్రాంతంలో పసుపు, కుంకుమ ముద్దలు కనిపించాయని, అమ్మవార్ల మహిమతోనే పసుపు, కుంకుమ కని పించాయని, రెండెళ్ళకోసారి గ్రామంలో జాతర జరిపించాలని పూనకం వచ్చిన ఓ మహిళ చెప్పింది. దీంతో ఆమె మాటల పై గ్రామస్థులకు నమ్మకం ఏర్పడింది. సమ్మక్క తల్లి పులి పైన స్వారీ చేస్తుందని అందుకే గ్రామంలోని పులిగుండ్ల వద్ద పసుపు రూపంగా దర్శన మిచ్చిందని గ్రామస్తులకు నమ్మకం కలిగింది. దీంతో గ్రామంలో ఆలయ నిర్మాణం చేపట్టాలని సంకల్పించారు. ఆ సమయంలో తలో కొంత చందాలు వేసుకోని పులిగుండ్ల సమీపంలో 14 ఎకరాల స్థలాన్ని సేకరించి, 1984లో సమ్మక్క, సారక్క గద్దెలు, వారి మేన కోడలు లక్ష్మి, పగిడిద్దరాజు (నాగుపాము) ప్రతిమలను ప్రతిష్టించారు. అప్పటి నుంచి ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మేడారంలో నిర్వహించే ముహూర్తానికి జాతరను నిర్వహించడం, సమ్మక్క, సారలమ్మలు గద్దనెక్కడం, భక్తులు మొక్కులు తీర్చుకోవడం అనవాయితీగా మారిపోయింది.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



జగదేవపూర్,మేజర్ న్యూస్ : జగదేవపూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లపల్లిలో మంగళవారం స్వయం పాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు భోదించారు. విద్యార్థులు గా బోధించిన వారిలో డీఈవో గా ఎన్ .వైభవ్, ప్రధానోపాధ్యాయురాలుగా పి. అఖిల,ఎంఈఓ జి.వెంకటేష్ ఉపాధ్యాయులుగా పి.దివ్య పి. మానస,జి సంజన ఆర్ .ధనలక్ష్మి, యూ. అఖిల, పి ప్రసన్న,టి. ఆనంద్, యూ.భాను ప్రకాష్ వి. భాను, ఏ.నితిన్ పి.సాయివర్ధన్,స్పందన, అటెండర్ ,విష్ణువర్ధన్ లు వ్యవహరించారు. అనంతరం బోధనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పి. జి ప్రధానోపాధ్యాయులు యం. నరేందర్ బహుమతులను అందజేశారు. సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచి తమ లక్ష్యాలను ఎంచుకొని చదువుతో పాటు, సమాజాన్ని అధ్యయనం చేసుకుంటూ వెనకడుగు వేయకుండా లక్షాన్ని సాధించే దిశగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్రాంరెడ్డి, టి.అశోక్, కె. విజయలక్ష్మి, ఆర్.కవిత, జి.పుష్పలత, జి.రఘురాములు ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మంచి ఫలితాలిస్తున్న పాఠశాల గ్రంథాలయాలు

**-డి.అంజయ్య, మండల విద్యాధికారి**



సదాశివపేట మేజర్ న్యూస్ : సదాశివపేట మండలంలోని ప్రాథమిక పాఠశాల బొబ్బిలిగాం ప్రాథమిక పాఠశాల ఆత్మకూర్ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించడం జరిగిందని మండల విద్యాధికారి డి.అంజయ్య తెలిపారు. జిల్లా విద్యాశాఖ ఇటీవల ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలకు గ్రంథాలయ పుస్తకాలను సరఫరా చేయడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గ్రంథాలయ పుస్తకాలను చక్కగా వినియోగిస్తున్నారు. వీటి వలన విద్యార్థులకు చదవడం, వ్రాయడం బాగా చేయగలుగుతున్నారు. ఆత్మకూరు ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పరిశీలించి నాణ్యమైన భోజనం అందించాలని మండల విద్యాధికారి అంజయ్య ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్యాం ప్రసాద్, తుల్జారాం, సిఆర్పిలు నిరంజన్,రాజేశ్వర్, మల్లేశం మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 7, 8, 9వార్డుల్లో దోమల నివారణకు చర్యలు



జిన్నారం మేజర్ న్యూస్:దోమల నివారణకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. సోమవారం రాత్రి మున్సిపాలిటీ పరిధిలోని 7, 8, 9 వార్డులలో శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు దోమల నివారణకు ఫాగింగ్ చర్యలు చేపట్టారు. వార్డులోని రోడ్ల పరిసరాలు మురుగు కాలువల వద్ద ఫాగింగ్ చేశారు. దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని వార్డులోని ప్రజలకు ఈ సందర్భంగా శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ అవగాహన కల్పించారు.

# ఐఐఐటీ విద్యార్థినికి వి.వి.ఆర్ ఫౌండేషన్ ఆర్థిక చేయూత



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ కాలనీలో నివసించే వీరేశం కూతురు సౌమ్యశ్రీ ఐఐఐటీ కోర్సు చదవడానికి స్థానిక వి.వి.ఆర్ ఫౌండేషన్ చేయూతనందించింది.మంగళవారం స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న మున్సిపల్ యువత నాయకులు వి.ప్రవీణ్ రెడ్డి విద్యార్థిని ఉన్నత చదువులను ప్రోత్సహిస్తూ తండ్రి వీరేశం కి వివిఆర్ ఫౌండేషన్ తరఫున ఆరు వేల రూపాయల 6,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ... ఉన్నత చదువులకు పేదరికం అడ్డుకాకూడదన్నారు. ఐఐఐటీలో బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకొని మున్సిపాలిటీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మోహన్ రెడ్డి , వెంకటేష్ ,మాధవ్ పాల్గొన్నారు.

# మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించిన ఎంపిపి కొత్త పుష్పలత కిషన్ రెడ్డి




దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి కొత్త పుష్ప లత కిషన్ రెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాలలో పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమస్యలు పునరావృతం కాకుండా చూడవలసిన అవసరం అధికారుల పై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక జడ్పిటిసి కడతల రవీందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ అస్క రవి, ఎంపీడీవో, తహసీల్దార్ ఎంపీటీసీ లువివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ మూడో సారి మోదీ విజయ సంకల్ప యాత్ర



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లాలో 23వ తారీకు బిజెపి తలపెట్టిన విజయ సంకల్ప యాత్ర సాయంకాలం ప్రవేశిస్తుందని ఈరోజు సంకల్ప యాత్ర యొక్క సంగారెడ్డి, పటా న్చెరు నియోజకవర్గాలకు సంబంధించి సన్నాక సమావేశం బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పులిమామిడి రాజు మాట్లాడుతూ మోదీ విజయ సంకల్ప రథ యాత్ర 23వ తేదీ సాయంత్రం ముత్తంగి చేరుకుంటుందని 24వ తేదీ ఉదయం 11 గంటలవరకు రుద్రారం గణేష్ గడ్డ నుండి కంది మీదిగా సంగారెడ్డి లో ప్రవేశిస్తుందని, తదుపరి ఓల్డ్ బస్టాండ్ అంబేద్కర్ చౌక్ వద్ద సమావేశం ఉంటుంది కావున బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాగతం తెలుపాల్సిన భాధ్యత మనందరి మీద ఉందని, దీనికి సంబందించిన ఏర్పాట్లు భారీగా ఉండాలని జనసమీకరణ దాదాపు 7000 వరకు ఉండాలని సూచించడం జరిగింది. కలిసి పని చేద్దాం విజయం సాధిద్దాం అనే నినాదంతో వికసిత్ భారత్ కోసం మూడో సారి మోదీని గెలిపించడం కోసం ఈ విజయ సంకల్ప యాత్రను విజయ వంతం చేయవలసిందిగా అందరిని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి రఘునందన్ రావు, సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ మరియు యాత్ర ప్రముఖ్ పులిమామిడి రాజు, ప్రభారీ దారం గురువారెడ్డి, పటాన్చెరు అసెంబ్లీ ఇంచార్జ్ దిలీప్ నాయక్. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్, ఎడ్ల రమేష్. జిల్లా ప్రధాన కార్యదర్శులు కొల్కూరి రాజశేఖరరెడ్డి. ఓడెల మాణిక్ రావు, యాత్ర కో-కన్వీనర్ మురళీధర్ రెడ్డి,నెమలి కొండ హరీష్ మరియు మండల అధ్యక్షులు, పదాది కారి రాజు గౌడ్, కోవూరి సంగమేశ్వర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పెరుమాళ్ళ పవన్, సెక్రటరీ రాకేష్ ఠాకూర్, ఎస్ సి మోర్చా అధ్యక్షులు యశ్వంత్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## దుబ్బాక మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ ను..

# తైబజార్ నిర్వహకులు శాలువ కప్పి సన్మానించారు



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: ఇటీవల బదిలిపై నూతనంగా వచ్చిన దుబ్బాక మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ ను దుబ్బాక మున్సిపల్ తాయిబజర్ నిర్వాహకులు మర్యాద పూర్వకంగా కలసి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం దుబ్బాక చెరువు కట్టపైన గల కూరగాయల దుకాణా సముదాయాల గురించి రైతులకు సంబందించిన రూమ్ లను రైతు సోదరులకు అప్పచేప్పాలని కోరడం జరిగిందన్నారు. అందరికీ సరిపడా రూమ్ లు వసతులు ఉన్న కనీసం పాదచారులకు నడవడానికి కూడా ఇబ్బంది ఉండే విధంగా కట్టపైన గుడిసెలు ఉండడం వలన ప్రజలకు ఇబ్బందిగా ఉన్నది. రైతు సోదరులు ఎండనక,వాననక నాన ఇబ్బందులు పడుతూ వారు పండించిన పంటను రోడ్లపై కూర్చుని అమ్ముకోవాల్సిన పరిస్థితి ఎదురైంది అని కమిషనర్ కు తెలియజేయడం జరిగిందనితెలిపారు. అలాగే ప్రతి శనివారం రోజున జరిగే కూరగాయల అంగడిలో చీకోడ్ బైపాస్ పోచమ్మ టెంపుల్ వద్ద విద్యుత్ దీపాలు లేక రైతులు,వ్యాపారస్తులు నకిలీ నోట్లు విష సర్పాలు సెల్ ఫోన్ల దొంగతనాలు ఇలా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కమిషనర్ కు విన్నవించడం జరిగిందన్నారు. ఇట్టి సమస్యలు చెప్పిన వెంటనే కమిషనర్ అతి త్వరలో విద్యుత్ దీపాలు రైతు సోదరుల సమస్యలను అన్ని పరిష్కారం చేస్తాము అని చెప్పడంతో తాయిబజార్ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆలయ అభివృద్ధికి ఎండిఆర్ ఫౌండేషన్ విరాళం



జిన్నారం మేజర్ న్యూస్:లక్ష్మీపతి గూడెం గ్రామంలో మంగళవారం నిర్వహిస్తున్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాల్లో ఏం డి ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ పృథ్వీరాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధికి 51,000వేల రూపాయలు విరాళాన్ని గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు.

# గాంధీనగర్‌లో బోర్లు వేయించాలని కలెక్టర్‌కి వినతి



జిన్నారం మేజర్ న్యూస్:కౌన్సిలర్ చంద్రయ్య వేసవి దృష్ట్యా బొల్లారంలోని గాంధీనగర్ కాలనీలో బోర్లు వేయించాలని 1వ వార్డ్ కౌన్సిలర్ చంద్రయ్య అన్నారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం లో వేసవి దృష్ట్యా జియాలజిస్టు తో సర్వే చేయించి మున్సిపల్ సాధారణ నిధుల నుండి బోర్లు వేయించాలని కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు.మున్సిపల్ కమీషనర్, బోర్లు విషయం బీసీ కాలనీ గురించి పట్టించుకోవడం లేదని దీంతో ప్రజలు నీళ్ల విషయం తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించామని కౌన్సిలర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చంద్రయ్య, వరాల గోపాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## నేర చరిత్ర కలిగిన రౌడీ షీటర్‌లు మీద సత్ప్రవర్తన కలిగి ఉండాలని

# తూప్రాన్ డిఎస్పి వెంకటరెడ్డి అవగాహన



తూప్రాన్: మేజర్ న్యూస్. : నేర చరిత్ర కలిగిన ఎలాంటి కేసులతో నేరాలతో సంబంధం లేకుండా సత్ప్రవర్తనను కలిగి ఉన్నట్లు నమ్మకం కలిగితే ఉన్న కేసులు పూర్తయిన తర్వాత రౌడీ షీటర్ల పై షీట్లను ఎత్తేసే విషయం పరిశీలిస్తామని తూప్రాన్ డిఎస్పి సోమ వెంకటరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తూప్రాన్ పోలీస్ సర్కిల్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్ల ప్రవర్తన గురించి తెలుసుకునేందుకు వారితో కౌన్సిలింగ్ నిర్వహించారు. మంచి ప్రవర్తనతో కలిగి ఉండాలని , నేరాలకు కేసులకు దూరంగా ఉండాలని రౌడీషీటర్లకు డిఎస్పి సూచించారు. ఈ సమావేశంలో తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ, మనోహరాబాద్ శివంపేట వెల్దుర్తి తూప్రాన్ ఎస్ఐలు కరుణాకర్ రెడ్డి మహిపాల్ రెడ్డి నవీత గౌడ్ మొదలగువారు పాల్గొన్నారు.

# కొడకంచి గ్రామంలో ఘనంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ఆదినారాయణ స్వామి వారి వార్షిక బ్రహోత్సవం

## దర్శించుకున్న పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్



జిన్నారం మేజర్ న్యూస్:కొడకంచి గ్రామంలో ఘనంగా నిర్వహించిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ఆదినారాయణ స్వామి వారి వార్షిక బ్రహోత్సవంలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఆలయ నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్ గౌడ్, గ్రామ పెద్దలు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మంజీరా నదిలో మునిగి వ్యక్తి మృతి



పాపన్నపేట మేజర్ న్యూస్: మంజీర నదిలో నీట మునిగి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రామతీర్థం శివారులోని మంజీర నదిలో మంగళవారం చోటు చేసుకుంది.ఎస్ఐ నరేష్ కథనం ప్రకారం... రాంతీర్థంకు చెందిన కట్ట ప్రభాకర్ (25) హైదరాబాద్ లో ఉంటూ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.ఈనెల 15న ప్రభాకర్ పాపన్నపేట మండల పరిధిలోని నామాపూర్ లో ఉంటున్న తన సోదరి ఇంటికి వెళ్తున్నానని చెప్పి వెళ్ళాడు.ఈనెల 19న సాయంత్రం చేపలు పట్టడానికి రామతీర్థం శివారులో గల మంజీర నది వద్దకు వెళ్ళాడు.చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తూ నీటమునిగాడు.స్థానికులు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు.అప్పటికే రాత్రి కావడంతో గాలించలేదు.మంగళవారం ఉదయం గజఈతగాళ్లతో నదిలో గాలిస్తుండగా మృతదేహం లభ్యమైంది.మృత దేహాన్ని వెలికి తీసి పంచనామా నిమిత్తం మెదక్ ఏరియా అస్పత్రికి తరలించారు.తన భర్త మృతిపై అనుమానం ఉందని భార్య సంతోషి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

# విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలకు ఆహ్వానం

బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో ఈనెల 27నుండి29వ తేదీ వరకు నిర్వహించనున్న విగ్రహ ప్రతిష్ట ఉత్సవాల్లో పాల్గొనాల్సిందిగా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ను ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు.మంగళవారం మాజీ ఎమ్మెల్యేను గుండారం గ్రామంలోని ఆయన నివాసంలో కలిసి శివాలయంలో విగ్రహ ప్రతిష్ట ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ముక్కీస తిరుపతి రెడ్డి,రత్నాకర్ రెడ్డి,తిరుపతి రెడ్డి,రాజిరెడ్డి,జనార్దన్ రెడ్డి,పల్లె బాల్ రెడ్డి,పాకాల మహిపాల్ రెడ్డి,తాడూరి రాంరెడ్డి,దేవేందర్ రెడ్డి,వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.



# గుర్తు తెలియని వాహనం డీ కోని గుర్తు తెలియని వ్యక్తి మృతి

సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:ఈనెల 16న సిద్దిపేట అర్బన్ మండలం బూరుగుపల్లి సమీపంలోని హెచ్ పీ పెట్రోల్ పంపు సమీపంలో రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తికి, గుర్తు తెలియని వాహనం డీకోన్న ఘటనలో తీవ్ర గాయాల పాలై, సిద్దిపేట ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పోందుతూ అతను మరణించినట్లు రూరల్ ఎస్ఐ అపూర్వ రెడ్డి తెలిపారు. చనిపోయిన వక్తికి సంభందించి ఎలాంటి ఆధారాలు లభించలేదని, అతని చేతి పై టాటు ఉందని, అతనికి సంభందించిన వ్యక్తులు ఎవరైనా ఉంటే వెంటనే





రూరల్ పోలీస్ స్టేషన్ నెంబర్లు 8712667321, 8712667453 లకు సమాచారం ఇవ్వాలని ఆమె కోరారు. అతని డెడ్ బాడీని హాస్పిటల్ మార్చురీ లో ఉంచినట్లు తెలిపారు.

# తహశీల్దార్‌గా బాలశంకర్

కోహీర్ మేజర్ న్యూస్ : కోహీర్ మండల నూతన తహశీల్దార్ గా బాలశంకర్ భాద్యతలు స్వీకరించడం జరిగింది. గతంలో కల్హేర్ మండల తహశీల్దార్ గా పని చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం క్రుషి చేస్తానని, మండల అభివృద్ధి కోసం పాటుపడుతానని తహశీల్దార్ బాలశంకర్ తెలిపారు.

# కులగణన చారిత్రాత్మకం

బెజ్జంకి ,సూర్య న్యూస్: రాష్ట్ర ప్రజల స్థితిగతుల వివరాలను సేకరించేందుకు సామాజిక,ఆర్థిక కులగణన చేపట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానాన్ని శాసన సభ ఏకగ్రీవంగా ఆమోదించడం చారిత్రాత్మకమని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కర వేణి పోచయ్య మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణలకు అక్కరవేణి పోచయ్య ధన్యవాదాలు తెలిపారు.కులగణన తీర్మానం రాష్ట్రంలో బీసీ సంక్షేమానికి ముందడుగులాంటిదన్నారు.



# తీగలకుంటపల్లి పురుషుల పొదుపు సంఘం ఎన్నిక అధ్యక్షుడిగా మెతుకు లింగారెడ్డి

కోహెడ సూర్యమేజర్ న్యూస్ కోహెడ మండలం లోని తీగలకుంటపల్లి గ్రామంలోని తీగలకుంటపల్లి పురుషుల పొదుపు సంఘం ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షుడిగా మెతుకు లింగారెడ్డి, ఉపాధ్యక్షులుగా ఇట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షుడు మెతుకు లింగారెడ్డి మాట్లాడుతూ.. పురుషుల పొదుపు సంఘం సభ్యులు ప్రతినెల అప్పులు చెల్లించాలని బిల్లింగ్ ఏర్పాటు చేసుకోవాలని సంఘాన్ని మరింత ముందుకు తీసుకుపోతానని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు పట్టిపల్లి శ్రీనివాస్ రెడ్డి , ఇట్టిరెడ్డి రజినీకాంత్ రెడ్డి, తడకల రాజగోపాల్ రెడ్డి, పట్టిపెల్లి రాజేందర్ రెడ్డి, ఎండి చాంద్, మెట్టు సంజీవరెడ్డి, ఇట్టిరెడ్డి మహేశ్వర్ రెడ్డి,దయ్యాల మహేందర్, కొమ్మిడి బాల్ రెడ్డి, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బూరుగుపల్లిలో మహిళా ఆత్మహత్య

సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్:ఆరోగ్య సమస్యలతో సతమతమవుతూ సిద్దిపేట అర్బన్ మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన సక్కుబాయి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. సోమవారం పురుగుల మందు తాగిన మహిళను స్థానికులు గమనించి సిద్దిపేట ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స చేస్తుండగానే మంగళవారం మధ్యాహ్నం ఆమె మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.



# సామాజిక సేవకు ఉత్తమ సత్కారం

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పురపాలక సంఘం కు చెందిన జెండర్ కమిటీ సభ్యులు, మాజీ వార్డ్ మెంబర్ శారద కొన్ని ఏండ్లగా సామాజిక సేవ చేస్తూ ప్రజలలో మంచి పేరు తెచ్చుకున్నారు.చిన్న చిన్న కలహాలతో కుటుంబాల్లో తలెత్తే ఇబ్బందులకు పరిష్కారం చూపిస్తూ ఎన్నో కుటుంబాలు సంతోషంగా ఉండేలా చేశారు.దీంతో ప్రగతి జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్ వారు జ్యోతిరావు పూలే పురస్కారాన్ని హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన్ కేంద్రంలో ప్రముఖ నటుడు పృధ్విరాజ్ చేతుల మీదుగా అవార్డును శారదకు అందజేశారు.




# చత్రపతి శివాజీ నేటి తరానికి ఆదర్శం : కొప్పుల రవి

## గుమ్మడిదల లో ఘనంగా శివాజీ మహారాజ్ శోభాయాత్ర



గుమ్మడిదల మేజర్ న్యూస్:మరాఠా పోరాట యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ నేటి తరానికి ఆదర్శమని కొప్పుల రవి అన్నారు. సోమవారం చత్రపతి శివాజీ మహారాజ్ 394వ జయంతి వేడుకలను పురస్కరించుకొని గుమ్మడిదల మండల కేంద్రంలో చత్రపతి శివాజీ మహారాజ్ శోబయాత్రను నిర్వహించారు.ఈ యాత్రలో కొప్పుల రవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గుమ్మడిదల పురవీధుల గుండా పూల వర్షంతో శివాజీ మహారాజ్ శోభాయాత్రను నిర్వహించారు. అడుగడుగునా నినాదాలతో గ్రామాన్ని హోరెత్తించారు. ఈ సందర్భంగా కొప్పుల రవి మాట్లాడుతూ... శివాజీ మహారాజ్ నేటి యువతరానికి ఆదర్శనీయమన్నారు. అలుపెరుగని పోరాటం చేసి అఖండ భారత్ నిర్మాణానికి ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. అనంతరం నిర్వాహకులు జిల్లా నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ మద్దుల బాల్ రెడ్డి, మైత్రి ఫౌండేషన్ చైర్మన్ ఉదయ్ కుమార్, నాయకులు సత్యనారాయణ, సూర్యనారాయణ, రవి కాంత్ రెడ్డి, హిందూ పరివార సభ్యులు నవీన్, సాగర్ బాబు యాదవ్, సాగర్ జహంగీర్ యాదవ్, అంజి గౌడ్, సాయి గౌడ్, హర్షిత్ రెడ్డి, విజయసాగర్ తదితర యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆలయాల సందర్శనతో మానసిక ప్రశాంతత ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్‌ఆ, లయాల సందర్శనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని శేరిలింగంపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు గాంధీ పేర్కొన్నారు. కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ కాలనీలో శ్రీ వీరాంజనేయ శివాలయ దేవస్థానము 17 వ వార్షికోత్సవములో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.
ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు, పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ చంద్రారెడ్డి ,గడ్డం రాజేశ్వర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ధర్మారావు, భగవంతు రెడ్డి, నర్సిములు ముదిరాజు, అనంత రాములు, రామ కృా ఎష్ణ రెడ్డి, తడకల రాజిరెడ్డి, కాశినాథ్ యాదవ్, ఎల్లం నాయుడు, కన్నారవు, శ్రీనివాస్ రెడ్డి, సంపత్ రెడ్డి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వూటీ మాస్టర్స్ 2024ను డ్రీమ్ వ్యాలీ గ్రూప్ సమర్పిస్తున్నట్టు ప్రకటించిన డ్రీమ్ వ్యాలీ గ్రూప్ పిజిటిఐ

హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా (పిజిటిఐ)తో భాగస్వామ్యంతో వూటీ మాస్టర్స్ 2024 వివరాలను డ్రీమ్ వ్యాలూ గ్రూప్ ప్రకటించింది, ఈ కార్యక్రమం వికారాబాద్లోని వూటీ గోల్ఫ్ కౌంటీలో ఫిబ్రవరి 21-24 మధ్య జరుగుతుంది. ఈ టోర్నమెంట్లో 1 కోటి రూపాయలను బహుమతి మొత్తంగా అందజేస్తారు.ప్రో-ఎఎం కార్యక్రమం ఫిబ్రవరి 25న జరుగుతుంది.ఈ రంగంలోని భారతీయ అగ్రశ్రేణి నిపుణులైన డిఫెండింగ్ ఛాంపియన్ మను గందాస్, అమన్ రాజ్, కరణ్ ప్రతాప్ సింగ్, రాహల్ గంగ్జీ, ఉదయన్ మనే, సచిన్ బైసోయా, ఖలిన్ జోషి తదితరులు పాల్గొంటారు.పోటీలో పాల్గొనే ప్రసిద్ధ విదేశీయుల్లో శ్రీలంకకు చెందిన ఎన్.తంగరాజ, కె.ప్రభాకరన్, బంగ్లాదేశ్కు చెందిన జమాల్ హొస్సైన్, బాదల్ హొస్సైన్, అండొర్రాకు చెందిన కెవిన్ ఎస్టీవ్ రిగైల్, నేపాల్కు చెందిన శుక్రా బహద్దూర్ రాయ్, అదే విధంగా చిలికి చెందిన, పిటిజిఐ క్వాలిఫయింగ్ స్కూల్ విజేత అయిన మాటియాస్ డొమింగ్యూజ్, నేపాల్కు చెందిన సుభాష్ తమంగ్, ఇటలీకి చెందిన మిచెల్ ఓర్టోలానీ, చెకియాకు చెందిన స్టెఫాన్ డానెక్, అమెరికాకు చెందిన డొమినిక్ పిక్సిరిల్లో, జర్మనీకి చెందిన వెన్జెల్ క్రజెన్క్ తదితర ఔత్సాహిక క్రీడాకారులు కూడా ఉన్నారు.రంగంలో ఉన్న స్థానిక ఆటగాళ్ళలో వూటీ గోల్ఫ్ కౌంటీకి చెందిన మహమ్మద్ అజార్, రాహుల్ మాలిక్, ఔత్సాహికులైన వోలిక్ గద్వాల్, సమీపంలోని హైదరాబాద్కు చెందిన సూరజ్ జోషీ కూడా తదితరులున్నారు.




వూటీ గోల్ఫ్ కౌంటీ 8-హోల్ ఛాంపియన్షిప్ గోల్ఫ్ కోర్స్, ఖరీదైన రెసిడెన్షియల్ యూనిట్లు, విలాసవంతమైన రిసార్టులతో కూడిన సహజమైన హరిత వనం. వూటీ గోల్ఫ్ కౌంటీ హైదరాబాద్ నగరం మరియు చుట్టుపక్కల ఉన్న గోల్ఫ్ క్రీడాకారులకు గోల్ఫ్ ఆటను సులభంగా అందుబాటులో ఉండేలా నిర్మితమైంది. ఈ ఈవెంట్ను నిర్వహించడం ద్వారా అద్భుతమైన వూటీ గోల్ఫ్ కౌంటీని దేశంలోనే ప్రముఖ గోల్ఫ్ గమ్యస్థానంగా చాటి చెప్పాలని మేము కోరుకుంటున్నాం అని తెలిపారు.

## శ్రీ వీరాంజనేయ శివాలయం వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న శ్రీధర్ రెడ్డి దంపతులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ లోని పాపిరెడ్డి నగర్లోని శ్రీ వీరాంజనేయ శివాలయం 17 వ వార్షికోత్సవం సందర్భంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ పూజా కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి అభిషేక కార్యక్రమం, రుద్ర హోమంలో శ్రీధర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఆ తర్వాత అన్న వితరణ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి ఇతర నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ గడ్డం రాజేశ్వర్ రెడ్డి, అధ్యక్షులు ధర్మారావు, ప్రధాన కార్యదర్శి దొడ్ల రామ్ రెడ్డి, భగవంతు రెడ్డి, నర్సింలు, రామకృాఎష్ణారెడ్డి, కేశిరెడ్డి హనుమంత రెడ్డి, కర్ల తిరుపతిరెడ్డి, అనంత రాములు, దొడ్డ సాయి రెడ్డి, వంగురు శరత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఎడ్ల సంపత్ రెడ్డి, తాడికల రాజిరెడ్డి, గంగన్న గారి హనుమంత్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, రాము గౌడ్, వీరస్వామి,శేఖర్ రెడ్డి, మల్లారెడ్డి, రమేష్ గుప్తా, మోహన్ రెడ్డి,నగేష్, రాజిరెడ్డి,యాదగిరి,చంద్రయ్య వీరన్న, వేణు రెడ్డి ఇతరులు పాల్గొన్నారు

## ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత గొట్టిముక్కల వెంకటేశ్వరరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లో శ్రీ వీరాంజనేయ శివాలయం 17వ వార్షికోత్సవం సందర్భంగా గొట్టుముక్కల వెంకటేశ్వర రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ వార్షికోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వీరాంజనేయ దయవలన ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వుండాలని భగవంతుణ్ణి కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కేసిరెడ్డి హన్మంతు రెడ్డి, పాపిరెడ్డి నగర్ కాలనీ అధ్యకులు ఉట్ల చంద్రారెడ్డి, ఆలయ అధ్యక్షులు పేర్ని ధర్మారావు, గడ్డం రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, కర్ల తిరుపతి రెడ్డి, వనం ఆంజనేయులు, వీరేశం, శ్యామ్ సుందర్, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గాంధీకి ప్రజలే బుద్ధి చెప్తారు

### కాంగ్రెస్ నాయకులు భాషిపాక యాదగిరి



కూకట్ పల్లి మేజర్ న్యూస్, సంక్షేమం కోసం కష్టపడే కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే గాంధీ తప్పుడు ప్రచారాలను ప్రజలే తిప్పికొడతారని వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాషిపాక యాదగిరి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికపూడి గాంధీ కాంగ్రెస్ నాయకుల పై అనుచిత వాక్యాలు చేసినందుకు వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాషిపాక యాదగిరి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ గతంలో తెలుగుదేశం పార్టీ నుంచి గెలిచి టీఆర్ఎస్ లోకి పోయి నేడు బీఆర్ఎస్ నుంచి ఏ పార్టీలోకి వెళ్లామని దిక్కులు చూస్తున్నటువంటి మీరు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల గురించి మాట్లాడే అర్హత లేదని మండిపడ్డారు. ఇంకొక్కసారి కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను గాని మీ ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు .వెంటనే గాంధీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకూ అందరికి క్షమాపణ చెప్పాలి లేదంటే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాము అని అన్నారు.

## నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇన్స్పెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ అశోక్ ఉక్కుల



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: నూతనంగా భాద్యతలు చేప్పట్టిన ఇన్స్టెక్టర్ సైదిరెడ్డినీ తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అశోక్ ఉక్కుల ఆధ్వర్యంలో వివిరా హాస్పిటల్స్ చైర్మన్ వీరబాబు,మేనేజింగ్ డైరెక్టర్లు డా,ఉపేందర్ గౌడ్,డా, నాగబాబు,మరియు రాష్ట్ర కార్యదర్శి డా,మోహన చారి లతో కలిసి మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించి హృా ఎదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఇబ్రహీంపట్నం మండలం లో శాంతి భద్రతలకు విఘాతము కలుగకుండా చూడాలని, అదేవిధంగా డ్రగ్స్ గంజాయి లాంటి మరకద్రవ్యాలకు యువత దూరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని కోరినట్లు తెలిపారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### - పార్టీ సీనియర్ నాయకురాలు వసంత



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తమ పార్టీ మేనిఫెస్టో లో పొందుపర్చిన అంశాలను అమలు పర్చే ఉద్దేశ్యంతో ప్రతి నిరుపేద కుటుంబానికి మేలు చేయాలనే సంకల్పంతో ప్రజాపాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరిగిందనీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు వసంత అన్నారు. ఆ దరఖాస్తులను (ప్రజాపాలన) అంతర్జాలంలో నిర్లిప్తం చేయడం జరిగింద నీ తెలిపారు. మూడు సర్కిల్స్ లో ఎల్ బి నగర్, హయత్ నగర్, రాజేంద్రనగర్ లో వైష్ణవి ఎంపిఎస్ ప్రసిడెంట్ వసంత ఆధ్వర్యములో విజయవంతంగా పూర్తి గా డాటా ఎంట్రీ చేయడం జరిగింది. వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలన జరగాల్సి ఉంది .అనంతరం దశల వారీగా ఐదు హామీలను అమలు పర్చె దిశగా ప్రయత్నం వేగంగా జరుగుతున్నట్లు అధికారులు తెలియజేస్తున్నారు. ఇందులో భాగంగానే ఎల్ బి నగర్ కమీషనర్ దశరథ్, హయత్ నగర్ కమీషనర్ రవీందన్రాథ్, రాజేందన్రగర్ కమీషనర్ రవీందర్ కుమార్ పిఓ రాధారాణి, ప్రత్యేకంగా సహకారం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం సజావుగా జరగటానికి సహకరించిన అందరికీ వసంత ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు

## చంపాపేట్‌లో ఘనంగా మిద్దెల జితేందర్ జన్మదిన వేడుకలు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :చంపాపేట్ డివిజన్లోని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ చైర్మన్ ,తెలంగాణ కేబుల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ , బిసిఎన్ ఛానల్ ఏబీఎన్ ఛానల్ ప్రొప్రైటర్ మిద్దెల జితేందర్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖులు శుభా కాంక్షలు తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ , రవీందర్ గౌడ్ ,గ్యారగోని ప్రవీణ్ గౌడ్, జక్కా సందీప్, దాసరి వెంకటేష్ ,మతిన్ భాయ్ ,షరీఫ్ ,ఇంతియాజ్ ,ముస్తఫా ,బాల్రాజు ,జైపాల్ నాయక్, సన్నావుల్లా కేశవులు, పవన్, దిలీప్ రెడ్డి ,సురేందర్ మొదలు వారు కలిసి చంపాపేట్ డివిజన్లోని వారి కార్యాలయంలో ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు.

## డిఎస్పి కొత్త బాలక్రిష్ణారెడ్డిని అభినందించిన వెంకటేశ్వర్లు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, తాండూర్ నూతన డిఎస్పీగా కొత్త బాలక్రిష్ణారెడ్డి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షులు బి. వెంకటేశ్వర్లు మంగళవారం బాలక్రిష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# గ్రామాల అభివృద్ధి సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ

# కట్టుబడి ఉంది మంత్రి దామోదర్ రాజనర్సింహ



రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ గ్రామాల అభివృద్ధి సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలంగాణా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు మండలంలోని వివిధ గ్రామాలలో మంగళవారం నాడు సుడిగాలి పాటించి వివిధ రకాల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు శంకుస్థాపన చేశారు. సింగితం గ్రామంలో రెండున్నర కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేశారు. రెండు కోట్ల పదహారు లక్షలతో బొగులంపల్లి ఎత్తిపోతల పథకం అదనపు గ్రావిటీ కెనాల్ పనులు ప్రారంభించారు. 30 లక్షలతో కర్చల్ బొగులంపల్లి ప్రాజెక్టు మెటల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చెయడం జరిగింది మరియు రాయికోడ్ మండలంలోని సింగితం, బొగ్గులం పల్లి కర్చల్, యూసుఫ్ పూర్, ధర్మాపూర్, అల్లపూర్ చిమ్ను పూర్, గ్రామాల్లో మంత్రి సుడిగాలి పర్యటన. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం చేపట్టిన ఎత్తిపోతల పథకాలను రైతులు పార్టీలకతీతంగా కమిటీని ఏర్పాటు చేసుకొని మరింత అభివృద్ధి చెందాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ప్రభుత్వం ఒక రైతుల సాగునీటి అవసరాల కోసం ఎత్తిపోతల పథకం ను ఏర్పాటు చేసి ఇస్తుందని ఆ ఎత్తిపోతల పథకం అలనా పాలనా చూడాల్సిన బాధ్యత రైతులది అని అన్నారు. ఎత్తిపోతల పథకం అలనా పాలన చూడకుంటే ఎన్ని కోట్లు వెచ్చించిన ఎత్తిపోతల పథకమైన నిరుపయోగంగా మారుతుందన్నారు. గత 12 సంవత్సరాల క్రితం 18 కోట్ల రూపాయలతో నిర్మించిన బోగులంపల్లి ఎత్తిపోతల పథకం ను పట్టించుకునేవారు లేక శిథిలావస్థకు చేరిందని మోటార్లు దొంగలు ఎత్తుకెళ్లారని రైతుల శ్రేయస్సు కోసం తిరిగి ఎత్తిపోతల పథకం నడవడానికి వీలుగా రాయికోడ్ మండలంలోని ఆరు గ్రామాలకు చెందిన 1250 మంది రైతుల 2600 ఎకరాల పంట పొలాలకు సాగునీరు అందించడానికి రెండు కోట్ల 16 లక్షలతో ఎత్తిపోతల పథకం మరమ్మత్తు పనులు అదనపు గ్రావిటీ పైప్ లైన్ లో ఏర్పాటుకు పనులు చేపట్టినట్లు తెలిపారు. నెల రోజుల్లో ఈ పనులన్నీ పూర్తవుతాయని ఈ ఎత్తిపోతల పథకం సవ్యంగా పనిచేయాలంటే ఆరు గ్రామాలకు చెందిన రైతులు కలిసి కమిటీని ఏర్పాటు చేసుకొని కమిటీ ద్వారా ఎత్తిపోతల పథకం ను నడిపించాలి అని తెలిపారు ఎత్తిపోతల పథకానికి సంబంధించిన 1250 మంది రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని అవసరమైతే తాను కూడా సమావేశానికి వస్తానని తెలిపారు. త్వరలోనే బుదేరానుండి సిరూర్ వరకు రెండు లైన్ల ఆర్ అండ్ బి రోడ్డు ఏర్పాటు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ రోడ్డు ఏర్పాటుతో రాయికోడ్ మండలంలోని సింగూరు తీర గ్రామాల ప్రజలకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ ప్రాంతం పర్యాటక పరంగా కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ రోడ్డు ఏర్పాటుతో రిసార్టు సైతం ఈ ప్రాంతంలో ఏర్పాటయ్యే అవకాశం ఉంది అన్నారు. ఈ సందర్భంగా సింగీతం, గ్రామంలో రెండున్నర కోట్ల,రాయికోడ్ ఎక్స్ రోడ్ వద్ద 20 లక్షలతో ఎన్ హెచ్ ఎం నిధులతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కర్చల్ సబ్ స్టేషన్ నుండి బొంగులంపల్లి ప్రాజెక్టు వరకు రూము 30 లక్షల తో నేర్పించనున్న మెటల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా ధర్మాపూర్ నుండి రాయికోడ్ వరకు 50 లక్షలతో మేటల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అల్లపూర్ నుండి షాంషోద్దీన్ పూర్ వరకు 70 లక్షలతో సిసి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రాయికొడ్ లోని మోడల్ స్కూల్ వద్ద సిసి రోడ్ల నిర్మాణానికి మార్కెట్ కమిటీ నిధులతో చేపట్టనున్న మెటల్ రోడ్డు నిర్మాణానికి, రాయికోడ్ ఎక్స్ రోడ్ వద్ద విద్యుత్ ట్రాన్స్ఫారం భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాయికోడ్ మోడల్ స్కూల్ పాఠశాల విద్యార్థులతో మంత్రి సమావేశమయ్యారు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ యొక్క కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ రావు జిల్లా పరిషత్ సీఈవో జానకి రెడ్డి , ఎస్ ఈ ఇరిగేషన్ మురళీధర్, డిఎంహెచ్వో గాయత్రి , జహీరాబాద్ ఆర్డీవో రాజు, ఎంపీపీ మమత అశోక్,జడ్పిటిసి మల్లికార్జున్ పాటిల్, కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు మరియు మాజీ జడ్పిటిసి, అంజయ్య , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎసయ్య, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు సతీష్ కుమార్, నాయకులు రఫిక్, మహంకాళి, ప్రవీణ్ పటేల్,మరియు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు వసంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన యువకుల అంత్యక్రియలు

- శోకసంద్రమైన బాచారం గ్రామం
- బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యేల భరోసా



పాపన్నపేట మేజర్ న్యూస్: సోమవారం సాయంత్రం గడ్డి పెద్దపూర్ వద్ద రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడిన బాచారం గ్రామానికి చెందిన యువకులు గడ్డం ప్రభాకర్, గడ్డం భీమయ్య, అల్లాదుర్గం శ్రీకాంత్ ల అంతిమయాత్రలు మంగళవారం చీకటి పడే వరకు కొనసాగాయి. అందరితో కలుపుగోలుగా ఉండే యువకులు ఒక్కసారిగా మృత్యువాత పడడంతో బాచారం శోకసంద్రమైంది. కాగా గడ్డం ప్రభాకర్ అంత్యక్రియలు సీతానగరంలో జరిగాయి. కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి. నడీడు వయస్సున్న యువకులను ఆ గ్రామం కోల్పోవడంతో గ్రామ తాజా మాజీ సర్పంచ్ వెంకట్ రాములు ఎంపీటీసీ బాలమని ( గణేష్) దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి బాచారం చేరుకొని శ్రద్ధాంజలి ఘటించారు. బాధిత కుటుంబాలకు 5000 చొప్పున ఆర్థిక సహాయం చేశారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు బాధిత కుటుంబాలను పరామర్శించి అండగా ఉంటానని ఒక్కో కుటుంబానికి 25 వేల చొప్పున ఆర్థిక సహాయం చేశారు. ఆయన వెంట మండల సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్, కోఆప్షన్ సభ్యులు గౌస్ పాషా, జై కాంగ్రెస్ మెదక్ అధ్యక్షులు రమేష్ గౌడ్, పాపన్నపేట ఎంపిటిసి శ్రీనివాస్, గణేష్ తదితరులు ఉన్నారు.



# గ్రామాల్లో మంత్రి సుడిగాలి పర్యటన

మొదటిపేజీ తరువాయి...

నెల రోజుల్లో ఈ పనులన్నీ పూర్తవుతాయని ఈ ఎత్తిపోతల పథకం సవ్యంగా పనిచేయాలంటే ఆరు గ్రామాలకు చెందిన రైతులు కలిసి కమిటీని ఏర్పాటు చేసుకొని కమిటీ ద్వారా ఎత్తిపోతల పథకం ను నడిపించాలన్నారు.ఎత్తిపోతల పథకానికి సంబంధించిన 1250 మంది రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని అవసరమైతే తాను కూడా సమావేశానికి వస్తానని తెలిపారు.త్వరలో బుదేరానుండి సిరూరు వరకు రెండు లైన్ల ఆర్ అండ్ బి రోడ్డు ఏర్పాటు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ రోడ్డు ఏర్పాటుతో రాయికోడ్ మండలంలోని సింగూరు తీర గ్రామాల ప్రజలకు ప్రయోజనం కలుగుతుందన్నారుఈ ప్రాంతం పర్యాటక పరంగా కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ రోడ్డు ఏర్పాటుతో రిసార్టు సైతం ఈ ప్రాంతంలో ఏర్పాటయ్యే అవకాశం ఉంది అన్నారు.ఈ సందర్భంగా సింగీతం, గ్రామంలో రెండున్నర కోట్ల,రాయికోడ్ ఎక్స్ రోడ్ వద్ద 20 లక్షలతో ఎన్ హెచ్ ఎం నిధులతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.కర్చల్ సబ్ స్టేషన్ నుండి బొంగులంపల్లి ప్రాజెక్టు వరకు రూము 30 లక్షల తో నేర్పించనున్న మెటల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అల్లపూర్ నుండి షాంశుద్దీన్ పూర్ వరకు 70 లక్షలతో సిసి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.రాయికొడ్ లోని మోడల్ స్కూల్ వద్ద సిసి రోడ్ల నిర్మాణానికి మార్కెట్ కమిటీ నిధులతో



చేపట్టనున్న మెటల్ రోడ్డు నిర్మాణానికి, రాయికోడ్ ఎక్స్ రోడ్ వద్ద విద్యుత్ సబ్స్టేషన్ భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా రాయికోడ్ మోడల్ స్కూల్ పాఠశాల విద్యార్థులతో మంత్రి సమావేశమయ్యారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర రావు జిల్లా పరిషత్ సీఈవో జానకి రెడ్డి , ఎస్ ఈ ఇరిగేషన్ మురళీధర్, డిఎంహెచ్వో గాయత్రి , జహీరాబాద్ ఆర్డీవో రాజు, ఎంపీపీ లతా,, జడ్పిటిసి మల్లికార్జునరెడ్డి, ప్రిన్సిపల్ రజిని కుమారి ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాయి ప్రేమను ఒప్పుకోనందున

# యువకుడి ఆత్మహత్య

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలో నివాసం ఉంటున్న తాను ఇష్టపడ్డ అమ్మాయి తనను ప్రేమించడం లేదని మనస్తత్వంతో బీహార్ కు చెందిన ఒక యువకుడు బాత్రూం లో ప్లాస్టిక్ వైరుతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన తూప్రాన్ పట్టణంలో మంగళవారం జరిగింది. బీహార్ రాష్ట్రానికి చెందిన ముస్తకీన్(18) గత కొంత కాలం నుంచి తూప్రాన్ కు వచ్చి లేబర్ పని చేస్తున్నాడు. అమ్మాయి ప్రేమించడం లేదన్న మనస్థాపనతో తూప్రాన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న దుర్గం వాడ కట్టులో తను కిరాయకు ఉంటున్న గది బాత్రూంలో ప్లాస్టిక్ వైరుతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.